స్వాతంత్ర్య సంగ్రామంలో నేతాజీ పాత్ర విశేషం

విశాలాంధ్ర-గుంటూరు : దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విశేషమైన పాత్ర పోషించారని ప్రవాస భారతీయుడు ఆళ్ళ వెంకట సుబ్బారావు అన్నారు. పరాక్రమదివస్ అయిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి సందర్భంగా వరగాని గ్రామంలో నేతాజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ఆయన త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రవాస భారతీయులు ఆయా దేశాల్లో చైతన్యవంతులై పోరాట పటిమతో తమ హక్కులను సాధించుకుంటున్నారని అన్నారు. జాతీయ నాయకుల్లో జయంతి ఒక్కటే ఉండి వర్ధంతి లేని మహనీయుడు సుభాష్ చంద్రబోస్ అని ప్రముఖ వేద పండితుడు అవ్వారి గోపాలకృష్ణ మూర్తి అన్నారు. మన దేశాన్ని పాలిస్తూ మన ప్రజలను బానిసలుగా చూస్తూ ఆర్థికంగా దోచుకుంటున్న బ్రిటీష్ పాలకులను తరిమికొట్టం డని పిలుపునిచ్చిన నేతాజీని ఈనాటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని పోపూరి వెంకటప్పయ్య ఉద్బోధచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో కార్మిక శక్తిని గుర్తించిన సుభాష్ చంద్రబోస్ నేటి కార్మికవర్గానికి ఆదర్శనీయుడని జెట్టి పెద్దన్న అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అందరూ మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-గుంటూరు : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని లాల్ జాన్ భాష యువసేన అధ్య క్షులు ఎస్ఎం ఇలాహి అన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా లాల్ జాన్ భాష యువసేన ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇలాహి మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఆక్సిజన్ కొరత రాకూడదని, పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో మొక్కలు నాటడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

ఘనంగా 'జాతీయ బాలికా దినోత్సవం'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరులోని కొండవెంకటప్పయ్య కాలనీ, కృష్ణబాబు కాలనీలో చైల్డ్ రైట్స్ అడ్వొకేసీ ఫౌండేషన్-క్రాఫ్ ఆధ్వర్యంలో 'జాతీయ బాలికా దినోత్సవం' జరిగింది. ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు అర్బన్ ప్రాజెక్ట్ సూపర్ వైజర్ ఎం.సుబ్బమ్మ మాట్లాడుతూ బాలికల హక్కుల గురించి అవగాహన పెంపొందించడానికి... వారి విద్య, ఆరోగ్యం... పోషకాహారం ప్రాముఖ్యతను తెలియజేసేందుకు భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. బాలికలపై జరుగుతున్న అన్ని రకాల వివక్షతలను నిర్మూలించాలన్నారు. మగవారితో సమానంగా బాలికలకు హక్కులను కల్పించడం, కుటుంబాలు, సమాజం దేశ అభివృద్ధి చెందడానికి మహిళా సాధికారత అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవిఎస్ఆర్‌టీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల హెచ్ఎం పి.రాంబాబు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం థామస్‌రెడ్డి, సిబ్బంది, క్రాఫ్ జిల్లా కో-ఆర్డినేటర్ జి.వెంకయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, వలంటీర్లు, డ్వాక్రా సభ్యులు, బాలల పంచాయతీ బాలలు పాల్గొన్నారు.

3న సాయిబాబా మందిరం వార్షికోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి : దక్షిణ షిరిడీగా పేరుగాంచిన పెదవడ్లపూడిలో వేంచేసియున్న భగవాన్ శ్రీ సత్య షిర్డి సాయిబాబా మందిరం 17వ వార్షికోత్సవ మహోత్సవం ఫిబ్రవరి 3వ తేదీన నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, జెడ్పీ మాజీ చైర్మన్, ఆలయ కమిటీ కార్యదర్శి పాతూరి నాగభూషణం తెలిపారు. ఫిబ్రవరి 3వ తేదీ ఉదయం 5:30 గంటలకు కాగడ హారతి, 6 గంటలకు పాలాభిషేకం, 8 గంటలకు బాబా వారికి అన్నాభిషేకంతో పాటు ఉదయం 9 గంటల నుంచి ప్రత్యేక పూజలు జరుగనున్నట్లు తెలిపారు. ఇక ఉదయం 10 నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా సినీ సంగీత గాయనీ, గాయకులచే సంగీత విభావరి, జబర్దస్త్ కామెడీ షో కళాకారులచే హాస్యవల్లరితో పాటు డూప్ స్టార్స్, మిమిక్రీ, మ్యాజిక్ షో కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. భక్తులు హాజరై స్వామి వారి సేవలో పాల్గొని బాబా వారి కృపకు పాత్రులు కావాలని పాతూరి నాగభూషణం కోరారు.

జిల్లా జాతీయ చేనేత అధ్యక్షుడుగా ఫ్రాన్సిస్

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండల కేంద్రానికి చెందిన కాకుమాను ఫ్రాన్సిస్ జాతీయ చేనేత ఐక్య వేదిక గుంటూరు జిల్లా అధ్యక్షులుగా నియమితులైనట్లు ఆ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నాబత్తిని చిన్నయ్య మంగళవారం తెలిపారు. జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు నీలూరి రుషింగప్ప ఫ్రాన్సిస్‌ను ఈ పదవికి ఎంపిక చేసి ఉత్తర్వులు జారీ చేశారని చిన్నయ్య చెప్పారు. ఫ్రాన్సిస్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో ఈ పదవికి ఎంపిక చేసిన రుషింగప్పకు సహకరించిన చిన్నయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. చేనేత నాయకులను కలుపుకొని కార్మికుల సమస్యలపై నిత్యం పోరాటం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఫ్రాన్సిస్ హామీ ఇచ్చారు.

భాగ్యలక్ష్మిని పరామర్శించిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర-తాడేపల్లి : పట్టణ వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్ సతీమణి భాగ్యలక్ష్మికి ఇటీవల తాడేపల్లి మణిపాల్ హాస్పిటల్‌లో బైపాస్ సర్జరీ చేశారు. అనంతరం ఆమె హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యారు. విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, గుంటూరు జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, గుంటూరు జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి మల్లవరపు సుధారాణి, ప్రకాష్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

విశాఖ ఉక్కును పరిరక్షించుకుందాం: జంగాల

విశాలాంధ్ర-తెనాలి : విశాఖ ఉక్కు మన అందరి హక్కు అని ఉక్కు కర్మాగారాన్ని పర్యరక్షించుకుందామని గుంటూరు జిల్లా సీపీఐ కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ యోచన ఉపసంహరించాలని సీపీఐ, ఏఐటీయూసీ పిలుపుతో మంగళవారం తెనాలి, మంగళగిరి, పొన్నూరు నియోజకవర్గ పార్టీ ప్రజా సంఘాల కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా చేరుకున్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ నినాదాలతో తెనాలి బస్టాండ్ నుంచి ప్రదర్శనగా పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. జంగాల అజయ్ కుమార్, తెనాలి నియోజకవర్గ సి.పి.ఐ. కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, విద్యార్థి యువజన మహిళా సంఘ నాయకులు ప్రదర్శనలో పాల్గొన్నారు. ప్రదర్శన తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకొంది. నినాదాలు చేస్తూ విశాఖ ఉక్కు సంఘీభావ దీక్షను అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మకు వినతిపత్రం సమర్పించారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి పథంలో నడుస్తున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని బడా స్వాములకు అప్పగించడం దుర్మార్గపు చర్యగా పేర్కొన్నారు. లక్ష మందికి పైగా ఉపాధి కల్పిస్తూ లాభాల బాటలో నడుస్తున్న కర్మాగారాన్ని ప్రైవేటుకు కట్టబెట్టడం సహించరాని విషయం అన్నారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలన్నింటిని అమ్మే పనిలో ఉన్నారని దానిని ఉద్యమాల ద్వారా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు ఆందోళనకు మనం పూర్తి మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి ఉద్యమబాటను వివరించారు. మంగళగిరి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చినతిరుపతయ్య, ఉప్పాల సత్యనారాయణ, కంచర్ల కాశియ్య, మద్దినేని కిరణ్‌బాబు, పాశం వెంకటేష్, బుజ్జా శ్రీనివాసరావు, జె.వి. రాంబాబు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సమాజంలో ఎవరు ఉచిత వైద్య శిబిరాలు పెట్టినా ఆ శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను అందిపుచ్చుకోవాలని సూట్స్ అకడమిక్స్ డైరెక్టర్ డాక్టర్ దినేష్ కొత్తమాసు కోరారు. సూట్స్ కేర్ సెట్‌వర్క్, తులసీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం స్థానిక బ్రాడీపేట 6వ లైను 14వ అడ్డరోడ్డులో ఉన్న రాపిడో ఆఫీసు కార్యాలయ ప్రాంగణంలో 'ఉచిత మెడికల్ క్యాంప్' చేపట్టారు. ఈ క్యాంప్‌ను సూట్స్ అకడమిక్స్ డైరెక్టర్ డాక్టర్ దినేష్ కొత్తమాసు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాపిడోలో పని చేసే కెప్టెన్‌లకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి బీపీ, షుగర్ పరీక్షలతో పాటు ఇతర అనారోగ్య సమస్యలపై ఉచితంగా వైద్య సేవలు అందించారు. అనంతరం డాక్టర్ దినేష్ కొత్తమాసు మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో ఎవరూ కూడా వారి ఆరోగ్యంపై శ్రద్ధ చూపడంలేదన్నారు. ఈ నేపథ్యంలోనే రాపిడోలో పని చేస్తున్న కెప్టెన్‌లకు 'ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిం చినట్లు తెలిపారు. సూట్స్ కేర్ నెట్‌వర్క్ ఐసీఈ ప్రాజెక్ట్ డైరెక్టర్ లలిత్ ప్రజాపతి మాట్లాడుతూ భారతదేశంలో అఫడబుల్ హెల్త్ కేర్ తీసుకొని రావటానికి సూట్స్ కేర్ గత 9సంవత్సరాలుగా కృషి చేస్తుందన్నారు. సూట్స్ కేర్ నెట్‌వర్క్ డాక్టర్లు లోకేష్, కార్తీక్, భారతి, నిహారిక, రాపిడో బిజినెస్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఆనంద్, సందీప్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. గుంటూరు రాపిడో బైక్ టాక్సీ మేనేజర్ రాజీవ్ నాయుడు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ బీపీ, షుగర్‌లాంటి రోగాల బారిన పడుతున్నారని, రెగ్యులర్‌గా పరీక్షలు చేయించుకుంటే వాటిని నియంత్రించుకోగలుగుతామని పేర్కొన్నారు.

రిపబ్లిక్ డే పరేడ్‌కు విజ్ఞాన్స్ ఎన్‌సీసీ విద్యార్థులు

విశాలాంధ్ర-గుంటూరు : విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన ఇద్దరు విద్యార్థులు చాగం రాఘవి(బీబీఏ ఎల్ఎల్‌బీ-రెండో సంవత్సరం), షేక్ అస్విల్ అహ్మద్(బీసీఏ-మూడో సంవత్సరం)లు ఈ నెల 26న న్యూఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎన్‌సీసీ విభాగంలో ఎంపికయ్యారని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కార్యాలయం బుధవారం తెలియజేసింది. 26న జరిగే రిపబ్లిక్ డే కవాత్ ప్రోగ్రాంలో యూనివర్సిటీకి చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రధానమంత్రి ర్యాలీతో పాటు, ఫ్లాగ్ ఏరియా కాంపిటీషన్ అనే రెండు విభాగాలలో పాల్గొనడానికి ఎంపికవడం గర్వకారణమని తెలియజేసింది. రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపికైన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ లావు రత్తయ్య, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఏఎన్‌టీ శివకోటేశ్వరరావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు అభినందించారు.

బాలిక సాధికారతతోనే దేశాభివృద్ధి

విశాలాంధ్ర-గుంటూరు : బాలికలు దేశానికి గర్వకారణమని, బాలికా సాధికారిత ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని ప్రధానోపాధ్యాయులు గేరా మోహనరావు అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మంగళవారం కాకుమాను మండల పరిధిలోని అప్పాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(చర్చి కాంపౌండ్)లో బాలికా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారని, కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని, పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారని, వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించే దిశగా భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్‌మెంట్ మిషన్' పేరుతో ఒక కార్యక్రమం రూపొందించిందన్నారు. అందులో భాగంగా 2008లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవంను ప్రారంభించారన్నారు. ఉపాధ్యాయని మహమ్మద్ షహనాజ్ బేగం మాట్లాడుతూ ప్రస్తుత నేటి సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఆడపిల్లను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం, ఆడపిల్లలను కాపాడుకుందాం అంటూ ఉపాధ్యాయులు, విద్యార్థులు, బాలికలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పొందుగల ఎస్తేరు, మధ్యాహ్నం భోజన పథకం నిర్వాహకురాలు ఎం.శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత

విశాలాంధ్ర-తాడికొండ : రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి తెలిపారు. స్థానిక అడ్డరోడ్డు సెంటర్లోని ఓ కళ్యాణ మండపంలో మంగళవారం నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం తమ శక్తివంచన లేకుండా పనిచేస్తుందన్నారు. విద్యా ఉద్యోగాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. కరోనా కష్టకాలంలో సైతం రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం అండగా ఉందని గుర్తుచేశారు. మండలాలు వారిగా గ్రామస్థాయిలో నాయకులతో ముఖాముఖి సంభాషించారు. గ్రామాలలో ప్రజాప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలను అయోధ్య రామిరెడ్డి వద్ద ఏకరువు పెట్టారు. ప్రతి అంశాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్, నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్, నియోజకవర్గ మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

వీరయ్య చౌదరి, పరిటాల రవి వర్ధంతి

విశాలాంధ్ర-పెదకాకాని : స్థానిక పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పాడి రైతుల ఆరాధ్యుడు, క్షీరవిప్లవుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సంగం డెయిరి మాజీ చైర్మన్ స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి 29వ వర్ధంతి, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి పరిటాల రవి 18వ వర్ధంతిల సందర్భంగా వారి చిత్రపటాలకు పూలదండాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ బాలిక దినోత్సవం పోస్టర్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-పెదకాకాని : మండల పరిధిలోని అనుమర్లపూడి, తంగెళ్లమూడి, ఉప్పలపాడు, కొప్పురావూరు గ్రామాల్లో చైల్డ్ రైట్స్ అడ్వొకేసీ ఫౌండేషన్-క్రాఫ్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం పోస్టర్ ప్రారంభోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ జి.వెంకయ్య మాట్లాడుతూ బాలికల హక్కుల గురించి అవగాహన పెంపొందించడానికి, వారి విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం ప్రాముఖ్యతను ప్రోత్సహించడానికి, భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, ఈ దినోత్సవాన్ని తొలిసారిగా 2008లో మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రారంభించిందన్నారు. వివిధ స్థాయిలలో సమాజంలో బాలికలు, మహిళలు ఎదుర్కొంటున్న అసమానతల గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రారంభించామని, బాలికలపై జరుగుతున్న అన్ని రకాల వివక్షతలను నిర్మూలించాలని, బాలల అక్రమ రవాణా, దోపిడి, బాల్య వివాహాలు, ఖచ్చితమైన కుటుంబ విద్యను పొందటంపై వివక్షతను తొలగించడం, మగవారితో సమానంగా బాలికలకు హక్కులను కల్పించడం, బాల్యంలో బాల బాలికలిద్దరికీ సమానంగా ఇంటి పనులు నేర్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పురావూరు సర్పంచ్ ఆల సాంబశివరావు, ఉప్పలపాడు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, శాంతికుమారి, మాధవి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: బాలికలు అన్ని రంగాల్లో చైతన్యంతో ముందుకు సాగాలని తహశీల్దార్ డి.పద్మనాభుడు అన్నారు. జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆడ పిల్లలను రక్షిద్దాం-ఆడ పిల్లలను చదివిద్దాం నినాదాలతో బాలికలు ప్ల కార్డులతో ఫిరంగిపురంలో బాలికల దినోత్సవ ర్యాలీ కార్యక్రమం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తహశీల్దార్ మాట్లాడుతూ అన్నిరంగాల్లో ప్రతిభను కనపరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని బాలికలకు అవగాహన కల్పించారు. దిశ యాప్, లింగ వివక్షత, బాలికల సంరక్షణ, హక్కులు, విద్య, సామాజిక ఎదుగుదల, ఆరోగ్యం అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు టి.హేమలత, బి.నిర్మల, జె.ఆనందకుమారి, రెవిన్యూ, మండల పరిషత్ కార్యాలయాల సిబ్బంది, సెయింట్ ఆన్స్ తెలుగు మీడియం హైస్కూల్ బాలికా విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం పొడిగింపు అభినందనీయం

విశాలాంధ్ర-తాడేపల్లి : ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని మరో 10 సంవత్సరాలు పొడిగిస్తూ ఆర్డినెన్స్ తీసుకురావడం అభినందనీయమని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు అన్నారు. తాడేపల్లిలోని క్రిస్టియన్ పేటలో అంబేద్కర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, విగ్రహాల వద్ద సీఎం జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి, తాడేపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్, ఎస్సీ నాయకులు బాలసాని అనిల్, చిలుకోటి మధు, పండు, అమృతరావు, అంబారావు, ప్రభాకర్, అశోక్, నాగరాజు, చిన్నబాబు, విజయ్, డేవిడ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖన పోటీల్లో 'సుమేధ' విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక ఎన్జీవోస్ కాలనీలోని సుమేధ హైస్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో రైన్బో ఆర్ట్స్ అకాడమీ వారు గత నెలలో నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో 29 బంగారు, 24 వెండి, 13 కాంస్య పతకాలతో మొత్తం 66 బహుమతులు గెలుపొందారు. సుమేధ నుంచి అత్యధిక విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించినందుకుగాను డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డికి కళారత్న అవార్డుతో అభినందించారు. గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు.

ప్రజా నాయకుడు కర్పూరి ఠాగూర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సామాజిక న్యాయం అందించిన ప్రజా నాయకుడు కర్పూరి ఠాకూర్ అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ కొనియాడారు. సోషలిస్ట్ నాయకుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ జయంతి సందర్భంగా మంగళవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో కర్పూరి ఠాగూర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అరిపించారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ.. సోషలిస్ట్ భావాలతో వెనుకబడిన కులాలకు ముఖ్యంగా అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్ ఫలాలు అందించి వారి అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. అలాగే మహిళలకు కూడా ప్రత్యేక ప్రాతినిధ్యం కల్పించి వారి సాధికారిత కూడా కృషి చేసి తన పరిపాలనలో సామాజిక న్యాయమే లక్ష్యంగా సమ సమాజమే ధ్యేయంగా పరిపాలనందించిన ఠాగూర్ నేటి తరాలకు ఆదర్శమని, ఆయన యొక్క జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఈ రాష్ట్రంలో బీసీలు కూడా రాజ్యాధికార దిశగా కృషి చేయాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అన్నవరపు నాగమల్లేశ్వరరావు, మల్లె ఈశ్వరరావు, కోలా అశోక్, కొల్లికొండ వెంకట సుబ్రహ్మణ్యం, కొల్లూరి హనుమంతరావు, ముప్పాన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

హేతువాద ఉద్యమనేత రావిపూడి వెంకటాద్రి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, హేతువాద ఉద్యమనేత, బహుభాషా కోవిదుడు, సీనియర్ సంపాదకులు రావిపూడి వెంకటాద్రి మృతి హేతువాద ఉద్యమానికి, ప్రజల్లో ప్రశ్నించే తత్వం పెంచేలా కృషి చేస్తున్న అభ్యుదయ వాదులకు తీరనిలోటు అని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో రావిపూడి వెంకటాద్రి సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా రావిపూడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శివరామిరెడ్డి మాట్లాడుతూ త్రిపురనేని రామస్వామి, ఎంఎన్ రయ్ రచనలతో ప్రభావితుడై ప్రముఖ సంగ సంస్కర్తలు పెరియార్, అన్నాదురైల సాహచర్యంతో హేతువాత ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళేందుకు జీవితాంతం కృషి చేశారన్నారు. తెలుగు పండితుడు రాజన్న మాష్టార్ మాట్లాడుతూ మూఢనమ్మకాలు, అశాస్త్రీయ భావాలపై విస్తృతంగా ప్రజలను చైతన్యం చేసిన రావిపూడి సమాజానికి తీరనిలోటు అని ఆవేదన వ్యక్తంచేశారు. యోగాచార్యులు అచ్యుత్ ఇందుశేఖర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హేతువాద ఉద్యమాన్ని 80సంవత్సరాలు కొనసాగించి సమాజంలో హేతువాద భావజాలాన్ని వ్యాప్తి చేసిన 101సంవత్సరాల రావిపూడి వెంకటాద్రి తాను నమ్మిన భావజాలాన్ని ఆచరించిన మహా వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సాయిరాం, అవధానుల హరి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ మెంబర్ డాక్టర్ షమ సుల్తాన పిలుపునిచ్చారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా యువ నారీస్ హెల్త్ కేర్ ఆర్గనైజేషన్, హోప్ విన్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక సంగడిగుంటలో ఉన్న 'ఆంధ్రప్రదేశ్ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో 'జాతీయ బాలికల దినోత్సవం' మంగళవారం జరిగింది. పాన్ ఇండియా అనీమియా ఆరోగ్య అవగాహన క్యాంప్‌ను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ షమ సుల్తాన మాట్లాడుతూ నిర్దిష్టమైన లక్ష్యాన్ని చేరుకోవడం కోసం ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. రక్తహీనత లక్షణాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి ఐరన్ ఎక్కువగా దొరికే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా అనీమియా నుంచి దూరంగా ఉండొచ్చన్నారు. ఒక బాలికను కోల్పోతే సమాజం ఒక తల్లిని కోల్పోయినట్టేనని పేర్కొన్నారు. బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలపై గళం విప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రజినీ, సిబ్బంది, హోప్‌విన్ హాస్పిటల్స్ మేనేజర్ పి.నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

సంగం డెయిరీ నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ

విశాలాంధ్ర-పొన్నూరు : వడ్లమూడిలో ఉన్న సంగం డెయిరీలో మంగళవారం నూతన ఉత్పత్తులు ఆవిష్కరించారు. పొన్నూరు మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, డెయిరీ పాలక మండలి సభ్యులు, సంగం డెయిరీ ఉద్యోగులు, సిబ్బంది 12 రకాల నూతన ఉత్పత్తులను ఆవిష్కరించారు. అభివృద్ధిలో భాగస్వాములైన వారికి ధన్యవాదాలు తెలిపారు.

Court Notice
IN THE COURT OF THE HON'BLE 1ST ADDL.SENIOR CIVIL JUDGE :: GUNTUR
I.A. No:711/2022 in O.S. No. 131 / 2022
Between :
Tadigoppala Venkata Ramaiah. - Petitioner/Plaintiff
And
Dudiki Rani and Another. - Respondents/Defendants
To,
R-2/D-2: Ilavarapu Veeranjaneyulu, S/o. Koteswara Rao, R/o. D.No. 1-34-266, Satyanarayanapuram, 3rd Line, Back side of Hanumayya Company, Guntur, Guntur Dist.-522501 (Proposed defendant 2)
పై నెంబరు దావాలోని ఐ.ఏ.నెం: 711/2022ను ఐలవరపు వీరాంజనేయులుని దావాలో 2వ ప్రతివాదిగా చేర్చమని దాఖలు చేసిన ఐ.ఎలో R-2/D-2 అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు Substitute Service ద్వారా మీ నోటీసులు నిమిత్తం ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:23-02-2023 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది: 23-02-2023
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
ఐండ్ల గోపి, పిటీషనరు/వాది తరపు అడ్వకేట్, గుంటూరు, సెల్: 98854 02037

Court Notice
IN THE COURT OF THE HON'BLE 1ST ADDL.SENIOR CIVIL JUDGE :: GUNTUR
I.A. No:722/2022 in O.S. No. 131 / 2022
Between :
Tadigoppala Venkata Ramaiah. - Petitioner/Plaintiff
And
Dudiki Rani and Another. - Respondents/Defendants
To,
R-2/D-2: Ilavarapu Veeranjaneyulu, S/o. Koteswara Rao, R/o. D.No. 1-34-266, Satyanara yanapuram, 3rd Line, Back side of Hanumayya Company, Guntur, Guntur Dist.-522501 (Proposed defendant 2)
పై నెంబరు దావాలోని ఇంజంక్షన్ ఐ.ఏ.నెం: 722/2022లో R-2/D-2 అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు Substitute Service ద్వారా మీ నోటీసులు నిమిత్తం ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:23-02-2023 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది: 23-02-2023
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
ఐండ్ల గోపి, పిటీషనరు/ వాది తరపు అడ్వకేట్, గుంటూరు, సెల్: 98854 02037

CHANGE OF NAME
I, **SHAIK HEENA** (Old Name) W/o. **MOHAMMED ZAKEER**, R/o. D.No. 22-7-23, Chadalavada Street, Lalapeta, Guntur - 522003, Guntur District, A.P., have changed my name to **MOHAMMED HEENA** (New Name). Hereafter my name is known as **MOHAMMED HEENA.**

పాస్‌పోర్ట్ పోయినది
గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం మరియు గ్రామం, ముస్లింపాలెం, డోరు నెం.11-35గరు కాపురస్తులు ఇమాంసా షేక్ గారి కుమార్తె **షేక్ షాకిరున్నిసా (సెల్ : 8520922201)** అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం.**K6417382** ఒరిజినల్‌ను **ది.24-12-2022**న పెదకాకాని సెంటర్ నుండి ముస్లిం పాలెంలోని నా ఇంటికి ఆటోలో వెళ్లుచుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా సదరు పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

శ్రీ అంజనేయస్వామి దేవస్థానం, కొరిటెపాడు, గుంటూరు టౌను & మండలము, గుంటూరు జిల్లా
షార్టు టెండరు ప్రకటన
గుంటూరు జిల్లా, గుంటూరు పట్టణం, కొరిటెపాడులో వేంచేసియున్న శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానము నకు చెందిన పనికి గాను రిజిష్టర్ కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనులకు గాను ది. 25-01-2023 నుండి ది. 02-02-2023 సా॥గం॥4-00ల వరకు. టెండరు షెడ్యూలు మా కార్యాలయములో పొంద వచ్చును. టెండర్ దరఖాస్తుతో పాటు టెండరు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్‌గాని,నగదు చెల్లించిన రశీదుగాని జతపరచవలెను.పూర్తిచేసిన టెండర్లు ది.03-02-2023న ఉ॥గం॥12-00ల లోపు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం గం॥4-00లకు డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయము నందు సీలు వేసిన టెండర్లును ఇ.వో గారిచే తెరువబడును.

వ.నెం.	పనివివరము	అంచనా విలువ రూ.	టెండరు ధరావత్తు	టెండరు షెడ్యూలుఖరీదు	పనిపూర్తి చేయు కాలము
1	కేగితోట ముళ్ళకంప ఆలయ స్థలము నుండి తొలగించుట	5,00,000/-	5,000/-	500/-	1 నెల

స్థలము : కొరిటెపాడు
తేది : 24-01-2023.
ఇట్లు
కార్యనిర్వహణాధికారి

టాటా కేపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ఆఫీస్ : 11వ అంతస్తు, టవర్-ఎ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్రావ్ కదమ్ మార్గ్, లోయర్ పరేల్, ముంబై-400013. బ్రాంచ్ చిరునామా: 1వ అంతస్తు, ప్లాట్ సం. : 3 నుండి6, ఆటో ప్లాజా, రోడ్ సం.3, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట, బంజారా హిల్స్, హైదరాబాద్-500 034

స్థిర ఆస్తి విక్రయం కొరకు అమ్మకపు ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 లోని నిబంధన 8(6) కింద)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8 (6)తో చదివే సెక్షన్ 13(12) కింద స్థిర ఆస్తుల విక్రయానికి ఇ-వేలం విక్రయ నోటీసు.
లోన్ ఎకౌంట్ నం.లు 20634002 & టిసిఎఫ్ఎల్‌ఎ0454000010912600
శ్రీ ఎల్.వెంకటేశ్వర రెడ్డి

ఇందుమూలంగా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి ఈ కింది రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా.. టాటా కేపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్/టిసిఎఫ్ఎస్ఎల్) కు తాకట్టు పెట్టబడిన, దిగువ సంతకందారు స్వాధీనంలోకి తీసుకున్న ఈ కింద ప్రస్తావించిన హామీగా పెట్టిన స్థిర ఆస్తిని సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 (సర్ఫేసి చట్టం) (నం.54 ఆఫ్ 2002) యొక్క సెక్షన్ 13(2) కింద నోటీసుకు అనుగుణంగా టాటా కేపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి "ఎక్కడ ఉన్నది ఉన్నట్లు" & "ఏది ఉంటే అది" మరియు "ఎక్కడ ఉన్నది ఏదైనా" ప్రాతిపదికపై తేదీ : మార్చి 03, 2023 న విక్రయించనున్నారు. రుణగ్రహీత & సహ-రుణగ్రహీతలు/హామీదారులు అనగా. 1) ఎల్.వెంకటేశ్వరరెడ్డి, తండ్రి శివారెడ్డి, డి.నం. 15-6-85 & 15-6-85/1, రెడ్ల బజార్, కొత్త మసీదు, పాత గుంటూరు, గుంటూరు-522001 (ఏపీ), 2) శ్రీమతి లక్కిరెడ్డి నాగలక్ష్మి, భర్త ఎల్.వెంకటేశ్వరరెడ్డి, డి.నం.15-6-85 & 15-6-85/1, రెడ్ల బజార్, కొత్త మసీదు, పాత గుంటూరు, గుంటూరు-522001 (ఏపీ) నుంచి తేదీ: జనవరి 12, 2023 నాటి డిమాండ్ నోటీసు ప్రకారం 10.01.2023 నాటికి లోన్ ఎకౌంట్ నం.లు 20634002 (రూ.1,24,90,638.61/-) & టిసిఎఫ్ఎల్‌ఎ0454000010912600 (రూ.23,91,050/-) ద్వారా రూ. 1,48,81,688.61/- (ఒక కోటి నలభై ఎనిమిది లక్షల ఎనభై ఒక్కవేల ఆరువందల ఎనభై ఎనిమిది రూపాయల అరవై ఒక్క పైసలు మాత్రమే) ల బకాయిల మొత్తాన్ని తిరిగి రాబట్టుకునేందుకు హామీగా పెట్టబడిన ఆస్తి విక్రయించాల్సి ఉండును. ఎటువంటి వాయిదా/నిలిపివేయడం లేకుండా హామీగా పెట్టిన ఆస్తిని టిసిఎఫ్ఎస్ఎల్ ద్వారా మార్చి 03, 2023న మధ్యాహ్నం 2.00 గం.లకు కింద పేర్కొన్న ఆస్తి ని ఇ-వేలం ద్వారా బ్రాంచ్ ఆఫీస్ - 1వ అంతస్తు, ప్లాట్ నం. : 3 నుండి6, ఆటో ప్లాజా, రోడ్ నం.3, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట, బంజారా హిల్స్, హైదరాబాద్-500 034 వద్ద విక్రయించబడును. ఆస్తి కొనుగోలు కొరకు ఇ-వేలానికి ధరావత్తు సొమ్ము డిపాజిట్ (ఇఎండి) తో కూడిన డిమాండ్ డ్రాఫ్ట్‌ను టాటా కేపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్., అధీకృత అధికారి తేదీ : మార్చి 02, 2023 సా॥ 5 గం.ల వరకు స్వీకరించెదరు.

హామీగా పెట్టిన ఆస్తి వివరాలు	స్వాధీనత టైపు నిర్మాణాత్మకం/ భౌతికం	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు సొమ్ము (రూ.)
షెడ్యూల్ ఎ: డాక్యుమెంట్ నం.18017/2006 ప్రకారం గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డివిజన్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, పాత గుంటూరు, రెడ్ల బజార్ ఏరియా, మున్సిపల్ పాత వార్డు నెం.6, బ్లాక్ నం.7, టౌన్ సర్వే నం.507/2, ఏరియా 2-21780 చదరపు అడుగులు, మున్సిపల్ పాత ఎసెస్‌మెంట్ నం.20130-01, కొత్త ఎసెస్‌మెంట్ నం.: 68637, డోర్‌నం.15-06-85 కలిగియున్న 139 చదరపు గజాల కొలత భూమి భవనం ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: ఈ ఆస్తి మరియు ఎల్.శివారెడ్డి ఆస్తి మధ్య ఉమ్మడి గోడ-89.7 అ॥లు, దక్షిణం: నాసర్ అహ్మద్ & ఇతరుల ఆస్తి-14 అ॥లు, పడమర: నాసర్ అహ్మద్ & ఇతరుల ఆస్తి-89అ॥లు, ఉత్తరం: రోడ్డు-14 అ॥లు. ఎ షెడ్యూలు ఆస్తి మొత్తం విస్తీర్ణం: 139 చదరపు గజాలు షెడ్యూల్ బి: డాక్యుమెంట్ నం.18163/2006 ప్రకారం, ఐటెమ్ [illegible]	భౌతికం	రూ. 1,38,00,000/- (ఒక కోటి ముప్పై ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 13,80,000/- (పదమూడు లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే)

[illegible]

disposalhub.com [illegible]

ప్రదేశం : హైదరాబాద్
తేదీ : 25.01.2023
టాటా కేపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర-ఈపూరు : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకట్రావు అన్నారు. మండలం లోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలకు చెందిన బీపీఈడి ప్రథమ సంవత్సరం చదువుతున్న వి.హరిత భాయి ఎంపీఈడీ ప్రథమ సంవత్సరం చదువుతున్న సిహెచ్ శైలజ ఇరువురు విద్యార్థులు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికయ్యారని ఇరువురు విద్యార్థినిలు చెన్నైలోని బీఎస్ అబ్దుల్ రెహమాన్ క్రెసెంట్ యూనివర్సిటీలో ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు జరిగే అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని, సామాజిక స్పృహతో మెలిగే యువతరాన్ని గ్రామీణ ప్రాంతాల నుంచి వెలికి తీయాలని అన్నారు. అనంతరం క్రీడాకారిణిలను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, కళాశాల అధ్యాపకులు వై.సురేష్, బలరాం నాయక్, ఎం.దాసు, ఎం.సురేష్ తదితరులు అభినందించారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

విశాలాంధ్ర-శావల్యాపురం : బొందిలపాలెం ఎంపీపీఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కృష్ణారావు మాస్టర్ భార్య లక్ష్మీ పద్మ జ్ఞాపకార్థం రూ.5 వేల విలువైన ప్లేట్లు, గ్లాసులను విద్యార్థులకు అందజేయటం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రావు అన్నారు. మండలంలోని మతుకుమల్లి జడ్పీ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులను దాతల చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతస్థానాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషగోపాలం, కోటేశ్వరరావు, రాంబాబు, శంకరరావు, అంజమ్మ, రాజేశ్వరి బాయ్, చిన్న అంకారావు, మోజేష్, సీఆర్పీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-అమరావతి : స్థానిక పోలీస్ స్టేషన్లో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా గుడ్ షెఫర్డ్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం గోడపత్రికలను ఎస్సై వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ టి.లక్ష్మణ్ మాట్లాడుతూ బాల్యంలో బాలబాలికలు ఇద్దరికీ సమానంగా ఇంటి పనులు నేర్పించాలని, సమాన హక్కులు అందించాలని, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అబార్షన్లు లింగ వివక్షత జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మహిళలను, బాలికలను గౌరవించాలని ఈ జాతీయ బాలిక దినోత్సవం ఉద్దేశం అన్నారు. కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సంస్థ డైరెక్టర్ సిస్టర్ విన్నరాశి, సిస్టర్ డియానా, డాక్టర్ షరీఫ్, దిలీప్, పవన్ కుమార్ పాల్గొన్నారు.

ఎల్ఐసీ ప్రైవేటీకరణ వ్యతిరేకిద్దాం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ఎల్ఐసీ ప్రైవేటీకరణకు ప్రభుత్వం జరిపే ప్రతిచర్యను వ్యతిరేకిస్తామని ఏజెంట్స్ యూనియన్ నాయకులు మంచాల రమేష్ పేర్కొన్నారు. 78వ ఎల్ఐసీ ఏజెంట్స్ వృత్తి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మంగళవారం వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో యాఫీ యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సత్తెనపల్లి బ్రాంచిలో ఉన్న ఏజెంట్స్ పెద్దఎత్తున పాల్గొని ఏపీపీ డేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఏజెంట్స్ వృత్తిలో మనం సాధించిన విజయాలు, డిమాండ్లను చర్చించుకోవటానికి ఒక వేదికగా యాఫీ ఉంటుందన్నారు. ఎల్ఐసీని ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయడానికి ఆలోచనలు చేస్తుందని, దానిని అందరూ కలసి ఎదుర్కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాఫీ సెక్రటరీ కె.రామబ్రహ్మాచారి, ట్రెజరర్ పి.జగన్నాథం, చైర్మన్ ఎన్.వెంకటేశ్వర్లు, డివిజన్ జాయింట్ సెక్రటరీ డి.కోటేశ్వరరావు, కె.విష్ణువర్ధనరావు, ఎస్కే ఖాసీంవలి, సీవీ కృష్ణా రెడ్డి, సీహెచ్ సాంబశివరావు, కె.విజయశ్రీ, బి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పరిటాల రవీంద్రకు నివాళి

విశాలాంధ్ర-వినుకొండ: మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 18వ వర్ధంతి సందర్భంగా వినుకొండ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తదితరులు ఆయనకు ఘననివాళి అర్పించారు. అలాగే విష్ణుకుండి నగర్ కాల్వకట్ట వద్ద పరిటాల యువసేన అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీ.వి ఆంజనేయులు పాల్గొని ఎన్టీఆర్, పరిటాల రవి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం 32 వార్డ్ కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి ఏర్పాటుచేసిన అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యతోనే హక్కులు, సమానత్వం సాధ్యం

విశాలాంధ్ర-బొల్లాపల్లి : ఆడపిల్లలు ఉన్నత విద్యను పొందితేనే హక్కులు, సమానత్వం సాధ్యమని పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని కనుమల చెరువు గ్రామంలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో బాలికలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పంచాయతీ సెక్రటరీ మాట్లాడుతూ ఆడపిల్లల హక్కుల గురించి చైతన్యం కల్పించడం, బాలిక విద్య ప్రాముఖ్యత, వారి ఆరోగ్యం, పోషణపై అవగాహన పెంచడం వంటివి జాతీయ బాలికల దినోత్సవ లక్ష్యాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో బాలబాలికల మధ్య తేడాలు చూపవద్దన్నారు. పీవీ సింధు లాంటి మహిళలను నేటి బాలికలు ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానానికి అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త నాగమల్లేశ్వరి, ఆయా సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్విజ్‌పోటీల నిర్వహణ

విశాలాంధ్ర-కారంపూడి: స్థానిక బ్రహ్మనాయిడు ఉన్నత పాఠశాల నందు మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మంగళవారం క్విజ్ పోటీలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకసిరి వెంకటేశ్వర్లు తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్విజ్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలలో 90 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈ పోటీలలో బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రథమ బహుమతి, జడ్పిహెచ్ఎస్ విద్యార్థి ఒప్పిచర్ల గ్రామం ద్వితీయ బహుమతి, మోడల్ పాఠశాల విద్యార్థి కారంపూడి తృతీయ బహుమతి సాధించినట్లు హెచ్ఎం తెలిపారు. విజేతలైన విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.

కాజాలో 'ఉచిత పశు వైద్య శిబిరం'

విశాలాంధ్ర-మంగళగిరి : కాజాలో పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం ఆవరణంలో సంఘం డైరీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరీ పశు వైద్యులు డాక్టర్ కె ప్రసాద్, డాక్టర్ వి.ఉమామహేశ్వరరావు పాల్గొని వైద్య పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వంలోనే కొనసాగించాలి

పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతి వరప్రసాద్

విశాలాంధ్ర-నరసరావుపేట: విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వంలోనే కొనసాగించాలని పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతీ వరప్రసాద్ డిమాండ్ చేశారు. నరసరావుపేట రైల్వే స్టేషన్ రోడ్‌లోని గాంధీ పార్క్ వద్ద మంగళవారం సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండో రోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో అనేక పోరాటాలు ప్రాణ త్యాగాలు, ఆందోళనలతో సాధించుకున్న ఏకైక భారీ ఉక్కు పరిశ్రమ విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకుంటామని అన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు దేశంలో నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్నారని కానీ దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని కార్పొరేట్ అంబానీ ఆదానీలకు వారు అప్పజెప్పుతూ ఉద్యోగాలు ఎక్కడ ఇస్తారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. పైగా లాభాలు గడిస్తున్న గనులు, బ్యాంకులు, ఎల్ఐసీ, రైల్వేలు, జీవిత బీమా రంగ సంస్థలను, టెలికామ్ రంగాన్ని ప్రైవేట్ పరం చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ విశాఖ ఉక్కును కాపాడుకోవడం కోసం ఎన్ని పోరాటాలైన చేయడానికి కార్మిక వర్గం సిద్ధంగా ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలను రాజకీయ పార్టీలను ప్రజాసంఘాలను కలుపుకొని ప్రభుత్వ రంగ సంస్థలని కాపాడుకుంటామని కేంద్ర ప్రభుత్వాన్ని నిలువరించి ఎదుర్కొంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. 25వ తేదీ కలెక్టరేట్ వద్ద జరగనున్న ధర్నాలో అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు పాల్గొని విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. సీపీఎం నాయకులు గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిపిఐ, ఎఐటియుసి ఉద్యమాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నామని ఆయన అన్నారు. ఈ దీక్షలకు షేక్ సిలార్, టిడిపి తెలుగు యువత నాయకులు షేక్ రఫీ, ఎంఐఎం మస్తాన్వలి, మౌలాలి, బిఎస్పి జిల్లా నాయకులు బూదాల బాబురావు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు షేక్ కాజా, జి.టి.రావు, షేక్ జానీ, నారాయణ తదితరులు దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. రెండవ రోజు దీక్షలో పాల్గొన్నవారు సీపీఐ వినుకొండ నియోజకవర్గం కార్యదర్శి బుదాల శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సుబ్బారావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుభాని, ఏఐటీయూసీ నాయకులు హెల్డా, లంక శాంతి, దాసరి వరహాలు, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, ఆర్ వందనం, పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, సోదాల సాంబయ్య, కే మల్లికార్జున, యు.రాజు, గుండాల హర్ష, ఉట్ల రామారావు, పగడాల కోటేశ్వరరావు, రామారావు, వెంకట్, జెల్లీ వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కును కాపాడుకుందాం: సీపీఐ

విశాలాంధ్ర-గురజాల : కార్మికులు ఐక్యతతో కలిసి పోరాడి విశాఖ ఉక్కును కాపాడుకుందామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ అన్నారు. మంగళవారం గురజాల పట్టణంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేందుకు నడుం బిగించారని, లాభాల్లో ఉన్న ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేందుకు కేంద్ర ప్రభుత్వ పెద్దలు రంగం సిద్ధం చేస్తున్నారన్నారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాల కల్పన అని ఎన్నికల ముందు ప్రగల్భాలు పలికిన బీజేపీ పెద్దలు అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అమ్మేసి కోటి మందికిపైగా నిరుద్యోగులను తయారు చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఆనాడు పదుల సంఖ్యలో ఎమ్మెల్యేలు చట్ట సభకు రాజీనామా చేసి, వేలమందితో కలిసి ఉక్కు సంకల్పంతో చేసిన దీక్షకు మద్దతుగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని సాధిస్తే దానిని కూడా ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్నారని, రూ.4 వేల కోట్ల పెట్టుబడితో మొదలైన ఉక్కు పరిశ్రమ నేడు రూ.3 లక్షల కోట్ల విలువ చేస్తుందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మాచర్ల కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, రెంటచింతల మండల కార్యదర్శి రంగనాయకులు, గురజాల మండల కార్యదర్శి అన్నపురెడ్డి పిచ్చయ్య, ఏఐటీయూసీ నాయకులు బాబూరావు, గాలేషా, వీర్ల లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎంజగన్‌కు మద్దతుగా నిలవాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఈపూరు : సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా నిలవాలని వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. ముప్పాళ్ళ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లాకు ముప్పాళ్ళ గ్రామ ప్రజలు హారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బొల్లా ఇంటింటికి తిరుగుతూ మూడు సంవత్సరాలలో అందిన లబ్ధిని వివరించే కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలతో పేదల కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నాయని అన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఏపీలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని, విద్యారంగంపై గత పాలకులు నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం జాతీయ బాలికదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలో రొంపిచర్ల, వి.రెడ్డిపాలెం,ఎడ్వర్ట్ పేట గ్రామాలలో జాతీయ బాలికదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో, వి.రెడ్డిపాలెం ఎపి మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జరిగిన ఈ వేడుకల్లో పాల్గొన్న వైద్యసిబ్బంది, అంగన్వాడీ టీచర్లు బాలికలకు విద్యపై, ఆరోగ్యంపై అవగాహన కలిగించారు. ఎడ్వర్ట్ పేట గ్రామంలో గల మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఈ వేడుకల్లో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపి మోడల్ స్కూల్ అండ్ కాలేజీ ప్రిన్సిపాల్ బి.రవినాయక్, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మొహిద్దీన్ సాహెబ్, వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రము వైద్యాధికారి బి.మురళీధర్, ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రముల సూపర్ వైజర్లు రామయ్య, షేక్ అబ్దుల్ రహమాన్, హెల్త్ అసిస్టెంట్లు,అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు అచ్చంపేటలో పలు శంఖుస్థాపనలు

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : ఈ నెల 25వ తేదీన అచ్చంపేట మండలంలో నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రైమరీ హెల్త్ సెంటర్ రెండు కోట్ల ఐదు లక్షలతో కస్తూరి బాలికల గురుకుల పాఠశాలలో అదనపు గదులు, కోటి 85 లక్షలతో ప్రారంభిస్తున్నట్లు పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని, సాంఘిక సంక్షేమ మంత్రివర్యులు మేరుగ నాగార్జున, రాజ్యసభ సభ్యుడు అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ క్రిస్టియన్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

లబ్ధిదారులు టిడ్కో గృహాల్లోకి చేరాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : టిడ్కో లబ్దిదారులు సంబంధిత గృహాలను వెంటనే స్వాధీనం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని కోరారు. మున్సిపల్ కౌన్సిల్ హాలులో టిడ్కో లబ్దిదారులు, మెప్మా సిబ్బందికి మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి అయిన లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేయాలని చెప్పారు. మెప్మా సిబ్బంది ఫోన్ చేసిన వెంటనే లబ్దిదారులు తమ పేరున రిజిస్టర్ అయిన ఫ్లాట్లకు సొంత తాళాలు వేసుకోవాలని తెలిపారు. ఇప్పటి వరకూ విద్యుత్ కనెక్షన్ పొందని వారి కోసం విద్యుత్ అధికారులు గృహ సముదాయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారని చెప్పారు. సబ్సిడీపై కేవలం రూ.450కు విద్యుత్ మీటర్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే వసతులు కల్పించటం జరిగిందని, ఇంకా లబ్దిదారులు కోరిన పక్షంలో అదనపు సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడించారు. దీని కోసం లబ్దిదారులు ముందు గృహాల్లో చేరాల్సి ఉంటుందన్నారు. స్కూల్ బస్సు, ఆటో సౌకర్యం వంటివి కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, షేక్ బాజి, మెప్మా సీఎంఎం మాలతి పాల్గొన్నారు.

రిటైర్డ్ తెలుగు మాస్టారు కృష్ణయ్య మృతి....

విశాలాంధ్ర-వినుకొండ: పుర ప్రముఖులు, ప్రముఖ వ్యాఖ్యాత, అందరివాడు అయిన సీవీ కృష్ణయ్య మాస్టారు ((72)) ఇకలేరు. ఆయన వినుకొండలోని లోయల హైస్కూల్ నందు తెలుగు పండిట్‌గా విధులు నిర్వహించారు. స్థానిక విష్ణుకుండి నగర్‌లో నివాసముంటున్న కృష్ణయ్య మాస్టారు గుండెపోటుతో సోమవారం గుంటూరు రమేష్ హాస్పటల్‌లో చికిత్స పొందుతూ అకాల మరణం చెందారు. కృష్ణయ్య మాస్టారు మరణ వార్త విని ఆయన శిష్యులు ఉద్వేగానికి గురయ్యారు. ఆయన మృతి వార్త విన్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, మాజీ శాసన సభ్యులు మక్కెన మల్లికార్జునరావు, పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్, ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి యు.రాము, నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ యార్లగడ్డ లెలిన్ కుమార్, సీపీఎం నాయకురాలు కిలారు స్వరాజ్యం పలు రాజకీయ పార్టీ నేతలు ఆయనకు ఘననివాళి అర్పించి తీవ్ర సంతాపాన్ని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులు, ఆయన శిష్యులు, పట్టణ ప్రముఖులు, కళాకారులు, సాహితీ ప్రముఖులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఘన నివాళులర్పించారు. అనంతరం కృష్ణయ్య మాస్టారి అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

సందర్శనకు నోచుకోని బుద్ధుని విగ్రహం

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : దేశ విదేశీ పర్యాటకుల సందర్శనార్థం విజయపురిసౌత్‌లోని నాగార్జున రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన బుద్ధుని విగ్రహం చుట్టూ స్థానిక ఏపీఆర్ డిగ్రీ కళాశాల గోడను నిర్మించి బుద్ధుని విగ్రహాన్ని ఆక్రమించింది. మంగళవారం 30 మంది బౌద్ధుల బృందం నాగార్జునసాగర్‌లోని చారిత్రక కట్టడాలను సందర్శించారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన ఆచార్య నాగార్జునుడు విగ్రహాన్ని బౌద్ధులు సందర్శించి తన్మయం చెందారు. అలాగే రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో బుద్ధుని విగ్రహాన్ని సందర్శించేందుకు అక్కడికి వచ్చినా బుద్ధుని విగ్రహం చుట్టూ గోడ నిర్మించి ఉండటం ద్వారం మూసివేసి ఉంచడంతో రహదారిపై నుంచే బుద్ధుడిని ప్రార్థించుకొని నిరాశతో వెనుదిరిగారు. దేశ, విదేశీ పర్యాటకులు కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన చారిత్రాత్మక స్మృతులను ఏపీఆర్డిసి అక్రమించుకోవడం బాధాకరమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే బౌద్ధుడిని సందర్శించే ద్వారం తెరవకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

పేదల పోరాటయోధుడు పరిటాల రవీంద్ర

విశాలాంధ్ర-చిలకలూరిపేట : పేదల ప్రజల హక్కుల కోసం, వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన పోరాట యోధుడు పరిటాల రవీంద్ర అని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నేతల ఆధ్వర్యంలో పరిటాల రవీంద్ర 18వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు, రవీంద్ర చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ పరిటాల రవీంద్ర బీసీ, ఎస్సీ, ఎస్టీలకు... ఏ అండా లేని సామాన్యుడికి ఒక భరోసా అన్నట్టు జీవించారని కొనియాడారు. పేద ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటం జరిపి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహా నాయకుడన్నారు. కార్యక్రమానికి చిలకలూరిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్ అధ్యక్షత వహించడగా, పార్టీ సీనియర్ నాయకులు జంగా వినాయకరావు దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రత్తిపాటి పుల్లారావుప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, టీడీపీ కౌన్సిలర్స్, వార్డు అధ్యక్షులు, సెక్రెటరీలు పాల్గొన్నారు.

ఓటుకు ఆధార్ లింక్ ప్రక్రియ వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-దుర్గి : ఓటుకు ఆధార్ అనుసంధానం ప్రక్రియను వేగవంతం చేయాలని తహశీల్దార్ జి.రమేష్ కుమార్ బీఎల్ఓలను ఆదేశించారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం బీఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని సీనియర్ సిటిజన్ ఓటర్లకు సన్మానం, కొత్తగా ఓటు నమోదు అయిన వారికి ఐడి కార్డ్స్ పంపిణీ చేయాలని బీఎల్ఓలకి సూచించారు. అర్హత ఉండి ఇప్పటి వరకు ఓటు నమోదు చేసుకొనని వారు బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి పోలింగ్ స్టేషన్‌లో బీఎల్ఓలు ఉంటారని, వారికి కొత్త అప్లికేషన్లు ఇవ్వాలని కోరారు. ఓటుకు ఆధార్ లింక్ చేయించుకునేందుకు ప్రతి ఓటరు బీఎల్ఓలకు సహకరించాలని, దొంగ ఓటు వేసేందుకు అస్కారం లేకుండా ఉండేందుకు ఓటుకు ఆధార్ లింక్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇన్‌చార్జ్ ఆర్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘనంగా ఏజెంట్స్ వృత్తి పరిరక్షణ దినోత్సవం

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో ఏజెంట్స్ వృత్తి పరిరక్షణ దినోవత్సవం ఘనంగా నిర్వహించారు. బ్రాంచ్ లియాఫీ ప్రెసిడెంట్ చెరుకూరి హరనాథ్ బాబు అధ్యక్షత న జరిగిన సమావేశంలో బ్రాంచ్ మేనేజర్ లక్ష్మనాయక్ మాట్లాడుతూ ఏజెంట్స్ కార్పొరేషన్ కి మూలస్థంబాలని ,ఏజెంట్స్ పాలసీదారులకు కార్పొరేషన్ కి వారదులుగా పని చేస్తున్నారని కొనియాడారు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పెద్ద రావు మాట్లాడుతూ వృత్తి పరంగా ఏజెంట్స్ పాలసీదారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నారు అని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ఏజెంట్స్ ని ఘనంగా సన్మానించారు ఏ బి ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాలసీలను అమ్మి మీరు ఆర్థికంగా బలపడాలని కోరారు గౌరవ అధ్యక్షులు కోటి రామమూర్తి, సెక్రటరీ కోటేశ్వరరావు, ట్రెసురేర్ ఏడుకొండలు రెడ్డి మాదాల హనుమంతరావు అధిక సంఖ్యలో ఏజెంట్స్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆదేశాల మేరకు పట్టణంలోని ఉర్దూ స్కూల్ నందు ఐసిడిఎస్ వారు నిర్వహించిన అంతర్జాతీయ మహిళల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మిడ్ డే మీల్స్‌ను కూడా పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షకీల దస్తగిరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ మరి కుమారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీచర్స్ మరియు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఒరిజినల్ SSC సర్టిఫికెట్ పోయినది

ఉమ్మా నాగ జ్యోతి తండ్రి హరి హర శంకర్ రెడ్డి. రెంటచింతల గ్రామం, రెంటచింతల మండలం, పల్నాడు జిల్లా. నేను రెంటచింతల నుండి హైదరాబాద్ వెళ్లే క్రమంలో మా ఇంటి వద్ద నుండి ఆటో లో రెంటచింతల బస్ స్టాండ్ వరకు వెళ్లే క్రమంలో మార్గమధ్యంలో ఎక్కడో నా బ్యాగ్ మిస్ అయినది. అందులోనే నా ఒరిజినల్ SSC సర్టిఫికెట్ రోల్ నెం. 0914119355 కూడా వున్నది. కావున ఎవరికైనా దొరికిన యెడల 7528062565 నంబర్‌కు తెలియపరచగలరు.

కోటప్పకొండ తిరుణాల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర-నరసరావుపేట: మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దేవాలయం పరిధిలో జరిగే తిరుణాల మహోత్సవాన్ని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎల్. శివశంకర్ అన్నారు. కోటప్పకొండ తిరుణాల ఏర్పాట్లపై కలెక్టర్ శివశంకర్, ఎస్పి రవి శంకర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు అన్ని శాఖల అధికారులతో కోటప్పకొండపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కోటప్పకొండ తిరునాళ్లకు సుమారు 15 నుండి 20 లక్షల మంది భక్తులు వస్తారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, క్షేమంగా స్వామి దర్శనం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని, భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఎస్పీ రవి శంకర్ రెడ్డి అన్నారు. భక్తులందరికీ స్వామివారి దర్శనం క్షేమంగా జరిగేలా అధికార యంత్రాంగం సమనంత పని చేయాలని, ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. సమావేశంలో దేవాలయం వ్యవస్థాపక ధర్మకర్త రామకృష్ణ కొండలరావు బహదూర్, దేవాలయం ఈవో గోపి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-శావల్యాపురం : ఆడపిల్లలు వంటింటికే పరిమితం అయ్యేకాలం మారిందని, నేటి సమాజంలో పురుషులతో పాటు పోటీగా అన్ని రంగాలలో అత్యున్నత స్థాయిలో ప్రతిభ కనపరుస్తున్నారని ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ అన్నారు. ఆడపిల్లలు ఆత్మ విశ్వాసంతో సమాజంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి తల్లిదండ్రులు గర్వంగా మాకు ఆడపిల్లే కావాలనే విధంగా బాలికలు ఎదగాలని కోరారు. జాతీయ బాలికల దినోత్సవం వేడుకలను మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుహాసినీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళల రక్షణ కొరకు దిశా చట్టం, దిశా యాప్‌ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని తెలిపారు. సామాజిక బాధ్యతతో బాల్య వివాహాల నివారణకు కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పేరుమీన శీతారామయ్య, ఏంఈఓ మద్దికుంట సాంబశివరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్, ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు జాలాది శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు నిర్మల, సువర్చల, నాగమల్లీశ్వరి, హలిమా, బివి నాగేశ్వరరావు, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓగా గౌసియా బేగం బాధ్యతలు

విశాలాంధ్ర-దుర్గి : దుర్గి మండల ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ షేక్. గౌసియాబేగం మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఈఓపీఆర్డి గుప్తా ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓగా పని చేశారు. దీంతో రెంటచింతల రెగ్యులర్ ఎంపీడీఓ గౌసియాబేగం పని చేస్తూ ఆమెకు దుర్గి ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆమెను ఈఓపీఆర్డి గుప్తా, కార్యాలయ పర్యవేక్షకులు శివప్రసాద్, సర్పంచ్ చాట్ల.శాంతరమేష్, సెక్రటరీ వై.వెంకటేష్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

రైతు భరోసా కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండలంలోని కాశిపాడు, కంభంపాడు గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలను మంగళవారం గుంటూరు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.రామచంద్రయ్య, షేక్ సైదులు రైతు భరోసా కేంద్రాల ద్వారా అందే సేవల నిర్వహణను పరిశీలించారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందించే వివిధ పథకాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. స్థానిక మండల వ్యవసాయ అధికారిణి ఐ.శాంతి, వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్.శేషు బాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు బి.సాయి ప్రసన్నకుమార్, పుట్ట చిన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

కుమారస్వామికి ఎమ్మెల్యే నివాళి

విశాలాంధ్ర-అమరావతి : మండల పరిధిలోని కర్లపూడి గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు పోసాని కుమారస్వామి అనారోగ్యంతో మంగళవారం మరణించారు. ఆయన భౌతికకాయానికి స్థానిక శాసనసభ్యులు నంబూరు శంకరరావు పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితో స్థానిక వైసీపీ నాయకులు మంచకలపూడి వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలు

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో ఈనెల 26న అవధూత అయోధ్య స్వామి దత్తాత్రేయ సాయిబాబా నందీశ్వరుడు కూర్మముల శాశ్వత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు మంగళవారం తెలిపారు ఈ కార్యక్రమాలు ఈనెల 23వ తేదీ నుండి 26వ తేదీ వరకు వేద పండితులు పరుచూరి శ్రీనివాస్ ఆచార్యులు ప్రముఖ జ్యోతిష్యులు శ్రీపతి బాలకృష్ణ చార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు మంగళవారం ఉదయం గణపతి పూజలో ప్రారంభించి మంగళ వాయిద్యాలతో విశ్వ కేశవ ఆరాధన పుణ్యహవాచనం పంచగవ్య ప్రాసన భక్తులచే అగ్ని ప్రతిష్టాన పంచాంగ వ్యాద వ్యాసము ఆదివాసం పూర్వపర హెూమాలు అగ్ని ఆరాధన నవగ్రహ పూజలు హెూమాలు పంచశక్తి విశేష హెూమాలు అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

సచివాలయాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-మేడికొండూరు : వెలవర్తిపాడు గ్రామ సచివాలయాన్ని మంగళవారం గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది పనితీరు, రిజిస్టర్ల నిర్వహణ, స్పందన సమస్యలపై పరిష్కారం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు తెలియజేశారు. సిబ్బంది నిర్లక్ష్యం విడనాడి అర్జిదారులకు సర్వీసులు నిర్ణీత కాలంలోపు అందరికీ అందేలా చూడాలని తెలియజేశారు. నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని జెసి రాజకుమారి హెచ్చరించారు. అనంతరం వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం కింద భూముల రీ సర్వే కార్యక్రమంలో భాగంగా వెలవర్తిపాడు గ్రామానికి చెందిన రీసర్వేటీములతో సమావేశమై వెక్టరైజేషన్, కొరిలేషన్, గ్రాండ్ వాలిడేషన్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రీ సర్వేలో వారికి ఎదురవుతున్న సమస్యల గురించి తెలుసుకొని వాటికి తగు సూచనలు చేశారు. రిజర్వేలో పాల్గొంటున్న అధికారులు ప్రభుత్వం నిర్దేశించిన కాల ప్రకారం పని చేసి త్వరితగతిన రీ-సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. తహశీల్దార్ జి. కరుణ కుమార్, డిఎస్ఎల్వో రూపా నాయక్, గ్రామ సర్వేయర్లు, రెవిన్యూ అధికారులు హాజరయ్యారు.

నోటీసు
మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
H.M.O.P.No: 28/2022

బిట్వీన్ :
లాం. విజయచందర్ - పిటీషనరు
మరియు
లాం. ఏలిషారాణి - రెస్పాండెంట్
టు,
లాం ఏలిషారాణి భర్త విజయచందర్, తండ్రి రామానాయక్ 3వలైను ఓంకార్ గుడి దగ్గర, వసంతరాయపురం, గుంటూరు

పై కోర్టులో మీపై పిటీషనరు కాపురానికి రమ్మని పిటీషన్ దాఖలు చేసి అనేక పర్యాయములు నోటీసులు పంపినమూ తీసి కొనక కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు పై పిటిషనుతో మీకు గల అక్షేణలు తెలుపు కొనుటకు ది.03-02-2023 ఉదయం 10.30ని ॥లకు హైకోర్టులో హాజరుకాగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయటమైనది.
వాయిదా తేది : 03-02-2023
దుగ్గరాజు అనంతరామయ్య
పిటీషనరు తరపు అడ్వకేట్
గురజాల

గణతంత్ర వేడుకలకు సర్వంసిద్ధం

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లాగా ఏర్పడిన అనంతరం తొలిసారిగా జరగనున్న గణతంత్ర దినత్సోవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కనులపండువగా జరిపేందుకు కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ వకుల్ జిందాల్‌లు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం అడ్మిన్ ఆర్.ఐ మన్మదరావు పెరేడ్ కమాండర్‌గా పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించారు. పెరేడ్ కమాండర్ అతిథికి గౌరవ వందనం కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించే కవాతు రిహార్సల్స్ పరిశీలించారు. అతిథి పరేడ్ కవాతు పరిశీలన వాహనంలో పర్యటించి కవాతులో ఉన్న బలగాలను పరిశీలించి తిరిగి వేదిక వద్దక చేరుకొని అతిథి ప్రసంగం ముగిసిన అనంతరం ద్వితీయ పరేడ్ కమాండర్ పరేడ్ మార్చింగ్ నిర్వహించినారు. కవాతు రిహార్సల్స్‌లో పోలీస్ అధికారులు సిబ్బంది, ఎన్.సి.సి విద్యార్థులు, పోలీస్ బ్యాండ్ ప్రదర్శన కన్నుల పండుగగా ఉందని గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో కవాతు ఇంకా అద్భుతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ సూచించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిలు, పాఠశాల విద్యార్థులు హాజరవుతున్న నేపథ్యంలో ప్రతిష్టమైన భద్రతా కల్పించాలన్నారు. ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయంతో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ పి.మహేష్, ఏ.ఆర్-డి.ఎస్.పి ఎం.డి.హెచ్ ప్రేమ్ కుమార్, బాపట్ల డి.ఎస్.పి ఏ.శ్రీనివాసరావు, అడ్మిన్ ఆర్.ఐ ఎల్.మన్మధ రావు, వెల్ఫేర్ ఆర్.ఐ బి.శ్రీకాంత్ నాయక్ ఎస్.బి ఇన్స్పెక్టర్ ఏ. శ్రీనివాస్, బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలతో విద్యనభ్యసించాలి

విశాలాంధ్ర - బాపట్ల : బాలికలు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. చీరాల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాలికల విద్య కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ ఉండకూడదన్నారు. బాలికలు తల్లిదండ్రులను గౌరవిస్తూ క్రమ శిక్షణతో ఉండాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితమ సత్తా నిరూపించుకోవాలన్నారు. బాలికలు ఆత్మాభిమానంతో తమ కాళ్లపై తాము నిలబడాలన్నారు. బాలికలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. కస్తూరిభాగాంధీ పాఠశాలలో చదువుకునే బాలికలు నూరు శాతం లక్ష్యాలను సాధించాలన్నారు. బాలికలు 18 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహాలు చేసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో బాలిలకు వ్యాసరచన,వకృత్వ, పెయింటింగ్ పోటీలను నిర్వహించి పోటీల్లో గెలుపొందిన బాలికలకు నగదు పురస్కారాన్ని కలెక్టర్ అందజేశారు. బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డ్రా.విజయమ్మ, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, జిల్లా సైన్స్ ఆఫీసర్ సాధిక్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మోదీ వ్యాఖ్యలపై ముస్లిం నాయకులు నిరసన

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : దేశంలో ముస్లిం మైనార్టీలు బీజేపీలోకి రావాలని పిలుపు ఇచ్చిన ప్రధాని మోదీ వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీపై ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పఠాన్ రాజేష్ మాట్లాడుతూ బీజేపీ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. గత మాసంలో జరిగిన ఎన్నికలలో ఒక స్థానిక కౌన్సిలర్ దగ్గర నుంచి రాజ్యసభ ఎమ్మెల్సీ దగ్గర వరకు ఒక్క సీటు కూడా ముస్లిం మైనార్టీలకు దక్కనివ్వకుండా 400 రోజులలో దేశ వ్యాప్తంగా జరిగే ఎన్నికలలో ముస్లిం మైనార్టీలు బీజేపీలోకి రావాలని ఏ విధంగా పిలుపు నిస్తున్నారని ప్రశ్నించారు. భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అందించిన స్కాలర్‌షిప్‌లను కూడా కాలరాశి ముస్లిం మైనార్టీలు ఎదగనివ్వకుండా అన్ని విభాగాలు అణిచివేసి మతమోడియంతో బీజేపీ చేసిన అకృత్యాలను ముస్లిం మైనార్టీలు మర్చిపోరని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో కుల, మత, వర్ణ తేడా లేకుండా అందరికీ అన్ని పదవులను కట్టబెట్టిన విషయాన్ని ప్రజలు గమనించాల్సిందిగా కోరారు. బీజేపీ చేసే ధృతరాష్ట్ర కౌగిలికి ముస్లిం మైనార్టీలు రారని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ బాజీ, అబ్దుల్, కాసిం, ఇస్మాయిల్, జహీర్, బాజీ, ముత్తుజ, దండు రేణుక, కట్టా లాజర్, గడ్డం ఇసాక్, బక్క రోశయ్య, ధోనిపూడి రవిబాబు, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు దోనుపూడి దేవరాజ్, పి.శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా మార్ట్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు

విశాలాంధ్ర - నిజాంపట్నం : చేయూత మహిళా మార్ట్ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీడీవో ఎస్.నాగలక్ష్మి తెలిపారు. మండల కేంద్రమైన నిజాంపట్నంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న చేయూత మహిళా మార్ట్ ప్రారంభోత్సవానికి సంబంధించి మహిళా మార్ట్ గదులలో సరుకులు సర్దుబాటు నిమిత్తం అరమరికలు, స్టాల్స్ ఏర్పాట్లు, తదితర పనులను మంగళవారం ఎంపీడీవో పర్యవేక్షించారు. ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరనాథ్ బాబు సహకారంతో చేయూత మహిళా మార్ట్ భవనం పల్లపు ప్రాంతాన్ని మెరక చేయించి ప్రారంభోత్సవానికి పనులను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుపబోతున్న మహిళా మార్ట్ ద్వారా నిజాంపట్నం గ్రామ ప్రజలకు నాణ్యమైన సరుకులు, నమ్మకమైన ధరలలో అందుబాటులో ఉండనున్నాయని చెప్పారు. గ్రామ ప్రజలు ఈ మహిళా మార్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలియజేశారు. ఎంపీడీవో వెంట వైస్ సర్పంచ్ ఎం.మార్కండేయులు, సమాఖ్య సిబ్బంది ఉన్నారు.

క్షీర విప్లవ సారథి ధూళిపాళ్ల

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : క్షీర విప్లవ సారథి ధూళిపాళ్ల వీరయ్య చౌదరి అని కె నరసింహమూర్తిరాజు అన్నారు. ధూళిపాళ్ల వీరయ్య చౌదరి వర్ధంతి సభను మంగళవారం మండల కేంద్రమైన పిట్టలవానిపాలెంలోని బిఎంసిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధూళిపాళ్ల వీరయ్య చౌదరి రైతు బాంధవుడుగా, క్షీర విప్లవ సారథిగా పేరు గావించారన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టలవానిపాలెం బిఎంసి ఇన్చార్జి బి. శ్రీనివాసు, ఆర్ఎస్కె వి చెన్నకేశవరావు, జి శివశంకర్, బిఎంసి సిబ్బంది, బిఎంసి పరిధిలోని సంఘ అధ్యక్షులు, వేతన కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు తాపీ కార్మికుడు మృతి

విశాలాంధ్ర-మార్టూరు : యద్దనపూడి మండలం యనమదల గ్రామానికి చెందిన బేల్దారి మేస్త్రి గుంజి గోపి (30) మార్టూరు జగనన్న కాలనీలో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కి గురై మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పర్చూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ హుటాహుటిన మార్టూరు ప్రభుత్వ హాస్పటల్‌కు చేరుకొని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. మృతదేహాన్ని సందర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.

జగనన్న ఇళ్లకు రూ.ఐదు లక్షలు ఇవ్వాలి: సీపీఐ

విశాలాంధ్ర - నిజాంపట్నం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు పంపిణీ చేసిన జగనన్న ఇళ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి పి.నాగాంజనేయులు, సీపీఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీలకు సంబంధించి సీపీఐ ముద్రించిన కరపత్రాలను మంగళవారం నిజాంపట్నం మండలం కళిఫలంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలందరికీ 30 లక్షల ఇళ్ల స్థలాలకు పట్టాలు పంపిణీ చేస్తానని, మొదటి విడత 15 లక్షల గృహాలు రెండవ విడత 15 లక్షల గృహాలు ప్రభుత్వమే కట్టిస్తుందని ఎన్నికల వ్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించి ఈరోజు జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు ఒక సెంటు భూమిలో రూ.1,80,000 మాత్రమే ఇచ్చి మీరే గృహాలను వెంటనే నిర్మించుకోవాలని వాలంటీర్లచే బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రభుత్వమే గృహాలను నిర్మించి ఇవ్వాలని లేదా ఒక్కొక్క లబ్ధిదారునికి ఐదు లక్షల రూపాయలతో పాటు ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక సిమెంట్ ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఆందోళన కార్యక్రమాలతో పాటు లబ్ధిదారుల నుంచి సంతకాల సేకరణ జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 6వ తేదీన కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహించడం ఫిబ్రవరి 22న నిర్వహించతలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమంలో లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నాగాంజనేయులు, బాలాజీ కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గ్రామ శాఖా కార్యదర్శి సంబూరు సత్యం, వేదాంతం సందయ్య సుందరమ్మ, దుర్గమ్మ, కోటేశ్వరమ్మ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ఉద్యమానికి మద్దత్తుగా నేడు సీపీఐ దీక్ష

హాజరుకానున్న జల్లి విల్సన్, రావులపల్లి
విజయవంతం చేయాలని నాయకులు పిలుపు

విశాలాంధ్ర - బాపట్ల : కార్మికుల బలిదానాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రవేటీకరణ చేయటాన్ని వ్యతిరేఖిస్తూ రెండేళ్లుగా చేస్తున్న ఉద్యమాలకు మద్దత్తుగా సీపీఐ రాష్ట్ర పిలుపు మేరకు బాపట్ల కలెక్టరేట్ రోడ్డులో బుధవారం జరగనున్న దీక్షను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పిలుపునిచ్చారు. కర్లపాలెం ఐలాండ్ సెంటర్లో మంగళవారం ఆటో యూనియన్ కార్మికులతో కలిసి దీక్షల గోడప్రతులు ఆవిష్కరించి బాపట్లలో దీక్షలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలోనే నిలబెట్టుకోవటానికి గత 2 ఏళ్లుగా కార్మికులు, సీపీఐ,ఏఐటీయూసీ, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు పోరాటాలు చేస్తూనే ఉన్నాయన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను రక్షించుకోవాల్సిన ఆవశ్యకత మనందరిపై ఉందని ప్రతి ఒక్కరూ హాజరై ప్రజామాటను ప్రభుత్వానికి చేరవేద్దామన్నారు. ఈ దీక్షలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ పాల్గొంటారని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జేబీ శ్రీధర్, కర్లపాలెం మండల కార్యదర్శి శవనం హరిబాబురెడ్డి, ఏఐటీ యూసీ నియోజకవర్గ కార్యదర్శి సన్నమూరి శ్రీనివాస రావు, ఏఐటీయూసీ ఆటో యూనియన్ నాయకులు షబీర్, రఫీ, జిలాని, మణి, రవి, బాషా తదితరులున్నారు.

ప్రభుత్వ భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : ఉపాధిహామి పథకం నిధుల అనుసంధానంతో నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె.విజయకృష్ణన్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్లో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలను అధికారులు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ భవనాలను గడువులోగా నిర్మించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు గడువు పొడిగించినప్పటికీ పూర్తికాకపోవడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడంలేదన్నారు. బాపట్ల జిల్లాలో నేటికి 29 గ్రామ సచివాలయాల భవనాలు మొదలు కాకపోవడంపై ఆరాతీశారు. రైతుభరోసా కేంద్రాలు 65, వై.ఎస్.ఆర్. హెల్త్ క్లినిక్‌లు 80 భవనాల నిర్మాణ పనులు మొదలు కాకపోవడంపై అధికారులను ప్రశ్నించారు. చీరాల పట్టణంలో అధికంగా పెండింగ్లో ఉండడంపై ఆరాతీశారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవడం, నీరు నిల్వ ఉండడం, వివాదస్పదంగా ఉన్న భూముల సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. ఇసుక, సిమెంటు, ఇనుము వంటి వనరులు అందుబాటులో ఉన్నప్పటికి జరుగుతున్న జాప్యంపై ప్రశ్నించారు. ఉపాధిహామి పథకం నిధులతో చేపడుతున్న పనులన్నింటికీ బిల్లులు తక్షణమే ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలన్నారు. మండలాలవారీగా ఆమె సమీక్షించారు. ఎమ్.పి. ల్యాడ్స్ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులు గడువులోగా పూర్తిచేయాలని కలెక్టర్ తెలిపారు. రేపల్లె నియోజకవర్గంలో మంజూరైన 10 అభివృద్ధి పనులకు రూ.1.90 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇప్పటివరకు రెండు పనులు పూర్తికాగా, ఆరు పనులు పురోగతిలో ఉన్నాయని, మిగిలిన రెండు పనులు ప్రారంభం కాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. పర్చూరులో రూ. 22 లక్షల నిధులతో చేపట్టిన 22 పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. చీరాల నియోజకవర్గంలో రూ.46.4 లక్షల నిధులతో చేపట్టిన 14 పనుల పురోగతిపై ఆరాతీశారు. ఇప్పటివరకు కేవలం 240 పనులు మాత్రమే పురోగతిలో ఉండగా మిగిలిన పనుల జాప్యం పై ఆరాతీశారు. నిర్మాణ పనులలో నిర్లిప్తంగా వ్యవహరిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ఇప్పటివరకు చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే ప్రభుత్వానికి పంపాలన్నారు. ప్రభుత్వం ఒప్పందం మేరకు గుత్తేదారులు పనులు పూర్తి చేయాలన్నారు. ప్రజా అవసరాలను గుర్తించి మంజూరు చేసిన పనులు వేగంగా పూర్తయ్యేలా ఇంజినీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో పి.ఆర్. ఎస్.ఇ. శ్రీనివాసులు, డి.ఇ.లు పాల్గొన్నారు.

నేడు కర్లపాలెం నుంచి బాపట్ల పాదయాత్ర

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుమారుడు లోకేష్ ఈ నెల 27వ తేదిన తలపెట్టిన కుప్పం నుంచి శ్రీకాకుళం వరకు పాదయాత్రకు సంఘీభావంగా నేడు కర్లపాలెం నుంచి బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్ర వర్మ రాజు నేతృత్వంలో పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు మీడియాకు తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో 27వ తేదీ జరిగే యువగళం కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న నియంత పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. కుప్పం నుంచి 400 రోజులు 4500 కిలోమీటర్ల పాదయాత్రను చేసి రాష్ట్రంలోని ప్రజా సమస్యలన్నిటిని తెలుసుకొని వాటికి అనుగుణంగా ప్రజల పక్షాన పోరాటం చేస్తారని తెలియజేశారు. నారా లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా నేటి ఉదయం 8 గంటలకు కర్లపాలెం ఐలాండ్ సెంటర్ నుంచి పాదయాత్రగా బయలుదేరి చర్చి, మసీదు, గుడులలో ప్రత్యేక ప్రార్థనలు పూజలు నిర్వహిస్తూ నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్టూరులో ఆమంచి విస్తృత పర్యటన

విశాలాంధ్ర-మార్టూరు : పర్చూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ మార్టూరులో రెండవ రోజు పర్యటన విస్తృతంగా జరిగింది. మార్టూరులో పలు కాలనీలో వీధి వీధి స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. మార్టూరు ప్రధానంగా మంచినీరు పూర్తిస్థాయిలో శుద్ధి జరగట్లేదని పలువురు ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో మంగళవారం మంచినీటి చెరువును బెడ్లను ఆయన పరిశీలించారు. పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి శుద్ధి గల మంచినీటిని ప్రజలకు సరఫరా చేయాలని అధికారులకు ఆదేశించారు. గ్రామంలో ప్రజలు ఎలాంటి సమస్యలకు గురికాకూడదని వెంటనే వాటిని పరిష్కరించాలని సూచించారు. నూతనంగా ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన ఆమంచికి మార్టూరు గ్రామ నాయకులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆమంచికి పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా ఆమంచి కృష్ణమోహన్ వెంట మార్టూరు మండల కన్వీనర్ పటాన్ కాలేశావలి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీమతి చుండి సుజ్ఞానమ్మ తనయుడు గర్నేపూడి రవి చందు, మార్టూరు ఎంపీపీ భూక్య శాంతి భాయ్ భర్త భూక్య బాబునాయక్, ప్రకాశం జిల్లా మాజీ పాల డైరీ చైర్మన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పలపాటి చెంగలయ్య, కోలలపూడి గ్రామ మాజీ జడ్పిటిసి తాటి వెంకటరావు, మార్టూరు మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షులు గన్నవరం బుడే, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడప గడపకు వందవ రోజు

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ప్రారంభమై వంద రోజులు పూర్తి చేసుకొని దిగ్విజయంగా పూర్తి చేయడంపై వైసీపీ శ్రేణులు, శాసనసభ్యులు కోన రఘుపతి ప్రజలకు, ప్రభుత్వానికి అభినందనలను తెలియజేశారు. మంగళవారం మండలంలోని స్టువర్టుపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించి ప్రతి ఇంటికి ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి లబ్ధి వివరాలను తెలియపరుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం ప్రారంభంలోనే శాసనసభ్యులు కోన రఘుపతికి గ్రామ ప్రజలు, పెద్దలు, ఎంపీపీ హరిబాబుల నేతృత్వంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ కొన రఘుపతి మాట్లాడుతూ పరిపాలన చేస్తున్న ప్రభుత్వం ప్రజా సమస్యలు అడిగి వాటిని పరిష్కరించే వినూత్న కార్యక్రమం రాష్ట్రంలో కొనసాగడం శుభసూచికమన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి నేటి వరకు కూడా అన్ని సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తూనే అర్హత కలిగిన ప్రతిఒక్కరికి అన్ని పథకాలు అందేలా వలంటీర్ వ్యవస్థను, సచివాలయ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం పటిష్టం చేసిన విషయాన్ని అందరూ గమనించాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించేందుకు జాతీయ పరీక్ష

విశాలాంధ్ర-చీరాల : కెఎల్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్లలో, 2023-2024 విద్యా సంవత్సరానికి, సంబంధించిన ఇంజనీరింగ్, పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సుల ప్రవేశాలకై,జాతీయ స్థాయిలో ప్రతిభా పరీక్షను నిర్వహించ నున్నట్లు,అడ్మిని స్ట్రేషన్ విభాగ డైరెక్టర్ డాక్టర్ జె శ్రీనివాసరావు వెల్లడించారు. డిసెంబరు 22 నుంచి 26వ తేదీవరకు,జరిగిన మొదటి దశ పరీక్షకు దేశ వ్యాప్తంగా, 75వేలమంది హాజరయ్యారని, రెండవ దశ ఫిబ్రవరి 3, 4, 5, 6తేదీలలో నిర్వహించనున్న పరీక్షకు, లక్షమందికి పైగా దరఖాస్తు చేసుకున్నారని, డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు వెల్లడించా రు. చీరాలలోని "శ్రీమేధావి జూనియర్ కళాశాల" ఆవరణలో, మంగళవారం విద్యార్థుల కొరకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు.

ప్రతిభా పరీక్షలలో ప్రతిభ కనబరిచిన వారికి, 100 కోట్ల రూపాయల మేరకు, మెరిట్ స్కాలర్ షిప్స్ అందజేయనున్నట్లు డైరెక్టర్ వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన, మౌలిక వసతులు కల్పిస్తున్నామని, విద్యలో నైపుణ్యాభివృద్ధి సాధించేందుకు, వందశాతం క్యాంపస్ ప్లేస్మెంట్ కోసం, ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్ర మానికి వచ్చిన విద్యార్థులకు, వారి ప్రతిభ ఆధారంగా, బహుమతులను ఇచ్చి ప్రోత్సహించారు. కార్యక్రమంలో "శ్రీమేధావి జూనియర్ కళాశాల" డైరెక్టర్ మాదాల వెంకట దుర్గా కుమార్, ప్రిన్సిపాల్ తాళ్ళూరి సత్యన్నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ షేక్ అహ్మద్, అకడమిక్ ఇన్చార్జ్ చేబ్రోలు అవినాష్, యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్ కరా?టక జోనల్ హెడ్ బి శివరామ కృష్ణ, మేనేజర్లు ఆంజనేయ ప్రసాద్, మస్తాన్ వలీ, కళ్యాణ్, లెక్చరర్లు పాల్గొన్నారు.

రైతు ఉద్యమాల్లో బావిరెడ్డి అలుపెరగని పోరాటం

ఘనంగా కామ్రేడ్ బావిరెడ్డి వర్ధంతి

విశాలాంధ్ర-కొల్లూరు:రైతుల అభ్యున్నతే ధ్యేయంగా రైతు ఉద్యమాలలో తుది శ్వాస వరకు అలుపెరగని పోరాటాలు చేసిన ఆదర్శ కమ్యూనిస్టు, పోరాట యోధుడు బావిరెడ్డి వెంకటేశ్వరరావు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి పన్నీరు సింగరకొండ అన్నారు. మంగళవారం రాత్రి కొల్లూరు మండల పరిధిలోని ఆవులవారిపాలెం బావిరెడ్డి వెంకటేశ్వరరావు 43వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆయన వర్ధంతిని పునస్కరించుకుని తొలుత రాజకీయాలకు అతీతంగా సీపీఐ, సీపీఎం, జనసేన నాయకులు, కుటుంబ సభ్యులు ఆయన చిత్రపటంతో ప్రదర్శనగా ఆయన స్మారక స్థూపం వద్దకు చేరుకుని ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చల్లపల్లి జమిందారి పోరాటంలో రైతుల పక్షాన పోరాడిన యోధుడిగా బావిరెడ్డి నిలిచిపోయారన్నారు. రైతులు, రైతు కూలీల సమస్యలపై కులమతాలకు అతీతంగా పోరాటం చేసిన బావిరెడ్డి వెంకటేశ్వరరావు లంక గ్రామాల ప్రజలకు ఆదర్శ ప్రాయుడుగా నిలుస్తారన్నారు. బావిరెడ్డి సీపీఐలో చేరిన నాటి నుంచి విద్యార్థి, యువజన, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలలో సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేశారన్నారు. చల్లపల్లి నారాయణరావుతో కలసి లంక గ్రామాలలో ఎన్నో పోరాటాలు చేసిన ఆయనను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎస్టీయూ రాష్ట్ర నాయకులు కనపర్తి బెన్‌హర్ మాట్లాడుతూ, సమసమాజ స్థాపన కోసం బావిరెడ్డి చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈసందర్భంగా సీపీఐ బాపట్ల సమితి సభ్యులు ఘంట రాంబాబు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌పుస్తకాలను పంపిణీ చేశారు. బావిరెడ్డి మనవడు అరవ రామకృష్ణ గాజుల్లంక, ఆవులవారిపాలెం గ్రామాలలో స్థూపాల నిర్మాణానికి ఆర్థిక తోడ్పాటు అందించడంతో ఆయనను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం, వైఎస్సార్‌సీపీ, జనసేన నాయకులు, కుటుంబ సభ్యులు బావిరెడ్డి ప్రభాకరరావు, అమర్తలూరి కృపానందం, గాజుల రాధాకృష్ణమూర్తి, గాజుల శ్రీనివాసరావు, బొల్లిముంత వెంకటనారాయణ, తాడికొండ చిన్నబ్బాయి, ఏవూరి హరిప్రసాద్, గళ్ల చందు, సుంకర సాంబశివరావు, పెసర్లంక ఎంపీటీసీ సభ్యుడు వెలివల శివసుబ్రమణ్యం పాల్గొన్నారు.

బావిరెడ్డి స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న సీపీఐ, సీపీఎం నాయకులు, కుటుంబ సభ్యులు

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న కుటుంబ సభ్యులు, సీపీఐ నాయకులు

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలి

విశాలాంధ్ర - బాపట్ల : ద్విచక్రవాహనదారులు తప్పక హెల్మెట్‌లు ధరించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా రవాణా శాఖ శాఖ అధికారి ఏ.చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు ముగింపు సందర్భంగా మంగళవారం చీరాల పట్టణంలో ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రభుత్వం పెద్దఎత్తున కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో చీరాల మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్ రామ కృష్ణా రెడ్డి, బాపట్ల మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమారి, మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్ పి.అంకమ్మ రావు,చీరాల ట్రాఫిక్ ఎస్.ఐ సునీల్, తదితరులు పాల్గొన్నారు.

బాలికలు జగతికి వెలుగులు

విశాలాంధ్ర - నిజాంపట్నం : బాలికలు జగతికి వెలుగులు అని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం ఛైర్మెన్ కె.గౌరీ శంకర్, పీహెచ్‌సీ వైద్యురాలు కె.స్వప్న అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మంగళవారం నిజాంపట్నం జెడ్పీ హై స్కూల్లో హెచ్ఎం సరళ అధ్యక్షతన బాలికలకు వారు ఎదుర్కొంటున్న చెప్పుకోలేని విషయాలు, సమస్యలు, అపోహాలు లేని పోని భయాలు, వారి హక్కులు, చట్టాలు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ బాలికల చదువు భవితకు వెలుగు అన్నారు. వారికి సమాన విద్య, స్వేచ్ఛతో పాటు ఆత్మస్థైర్యం ఎంతో అవసరమన్నారు. బాలికలు లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. బాలికలు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని, తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నతమైన చదువులు చదివి గొప్ప గొప్ప స్థానాలకు ఆధిరోహించాలని వారు తెలియజేశారు.బాలికలు భయపడకుండా వారిని ఎవరైనా వేధించినా, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడినా వెంటనే ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు. ఈ సదస్సులో బాలికల దినోత్సవం గురించి బాగా మాట్లాడిన బాలికలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : చెట్టుకు ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పిట్టలవానిపాలెం మండల పరిధిలోని జీఎన్ పాలెంలో మంగళవారం జరిగింది.చందోలు ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం పిట్టలవానిపాలెం మండలంలోని జీఎన్ పాలెంకు చెందిన మన్నెం లక్ష్మీనారాయణ (29) అనే వ్యక్తి తన వ్యక్తిగత విషయాల్లో తీవ్ర మనస్తాపం చెంది మంగళవారం ఆ గ్రామంలోని ఊరి చివరిలో చెట్టుకి చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

పెండ్లి కుమారుడిగా సిద్ది గణపతి స్వామి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : వెల్లటూరు తిరునాళ్ళుగా ప్రసిద్దిగాంచిన మండలంలోని వెల్లటూరు గ్రామంలో వేంచేసియున్న సిద్ధిగణపతిస్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం రాత్రి దేవస్థానంలో ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ ధ్వజరోహణం గావించారు. ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం సిద్ది బుద్ది సమేత సిద్ది గణపతిస్వామి వారిని పెండ్లి కుమారుడిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం రాత్రి స్వామి వార్ల కళ్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. వార్షికంగా జరుగుతున్న ఉత్సవాలను దేవస్థాన కమిటి అధ్యక్షులు తాడికొండ శేషగిరిరావు - హైమావతి దంపతులు పర్యవేక్షణ గావిస్తున్నారు. ఉత్సవాలను వేద బ్రహ్మణులు కౌతా రాజేష్‌శర్మ, ప్రధాన అర్చకులు క్రోవి శ్రీరామచంద్రమూర్తి, తమిరిశ మారుతి, రామకృష్ణలు శాస్త్రయుక్తంగా జరిపిస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా దేవస్థానాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు.

ఘనంగా బాలికా దినోత్సవం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : జాతీయ బాలికల దినోత్సవాన్ని స్థానిక తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన క్రాప్ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో బాలికల దినోత్సవ ఆవశ్యకతను తెలియజేశారు. సమావేశం ఏర్పాటు చేసి బాలికల హక్కులు, సమాజంలో తీసుకోవాల్సి జగ్రత్తల గురించి బాలికలకు సమగ్రంగా వివరించారు. సంస్థ ఆర్గనైజర్ రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, పరిశుభ్రత, రక్షణ, బాల్య వివాహాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. బాలికల యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తూ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి, పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు, ప్రధానోపాధ్యాయులు సి. రామకోటేశ్వరరావు, మహిళా పోలీస్ కె. తిరుమల, ఏఎన్ఎం కె. కుమారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పరిటాల రవికి ఘన నివాళి

విశాలాంధ్ర-చీరాల : చీరాల తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మద్దులూరి మాల కొండయ్య ఆదేశానుసారం నియోజకవర్గ కార్యాలయంలో మాజీ మంత్రి పరిటాల రవి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారిని అంతమొందిస్తే తమ అక్రమాలను కొనసాగించేందుకు అనుకూలంగా ఉంటుందని ముష్కరులు పొట్టన పెట్టుకున్నారని అన్నారు. పరిటాల రవి మరణించిన వారి ఆశయస్ఫూర్తి చెక్కు చెదరకుండా వారి కుటుంబ సభ్యులు ప్రజలు, పునరంకితమై తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కొండ్రు రత్నబాబు, కౌత్రపు జనార్దన్ రావు, కూరపాటి పూర్ణ, పోలాని కోటేశ్వరరావు, పులిపాటి శేఖర్ లావేటి శ్రీనివాస తేజ, దగ్గుబాటి వెంకటరావు,దొడ్డు శామ్యూల్, నరాల తిరుపతి రాయుడు, గుత్తి వెంకట శివయ్య, పలగర్ల మస్తాన్రావు, బిట్రా చైతన్య, తేలప్రోలు నాగేశ్వరరావు, జంగిలి భాస్కర్, దర్శి నాగరాజు, గుడవర్తి శ్రీహరి, గుంటి మల్లి, ఎస్కే రబ్బాని, బిట్రా రాజు, మద్దిన పవన్, ఎస్కే అజీమ్, నారాయణం ఈశ్వరనాథ్, బత్తుల సారధి, రావినూతల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.